# ప్రభువు దినము

## ఓవెన్ డి. ఆల్‌బ్రిచ్

> ప్రభువు దినమందు **ఆత్మ** వశుడనైయుండగా బూరధ్వనివంటి గొప్ప స్వరము … వింటిని (ప్రకటన 1:10).

ఐగుప్తు దాస్యమునుండి తమ విడుదలను జ్ఞాపకము చేసికొనడానికి గాను ఇశ్రాయేలీయులకు ఒక దినముంది. పాప దాస్యంనుండి వారికి కలిగిన విడుదలను జ్ఞాపకము చేసికొనడానికి గాను క్రైస్తవులకు ఒక ప్రత్యేకమైన దినము కేటాయింపబడిందా? ఇశ్రాయేలీయుల విశ్రాంతి దినమైన సబ్బాతు దినాన క్రైస్తవులు కూడుకొంటారా లేక తన మరణము పునరుత్థానాల ద్వారా తమ్మును విమోచించిన వానిని జ్ఞాపకం చేసికొనడానికి గాను వారికేదైనా ప్రత్యేక దినముందా?

క్రైస్తవులు కూడుకొనే దినమునకు రుజువు: (1) క్రొత్త నిబంధన ఉపదేశం మీదను, (2) ఆది సంఘంలో ఉపయోగింపబడినట్టు "ప్రభువు దినము" అనేదాని అర్థంమీదను, మరియు (3) క్రైస్తవులు, క్రైస్తవేతరులైన ఆది చరిత్ర రచనలలోని రికార్డులమీదను ఆధారపడి ఉంది. ఆది క్రైస్తవులు ఒకవేళ ఏడవ దినాన కూడుకొని ఉన్నట్టయితే, యూదులు సబ్బాతు దినాన కూడుకొనిన దానికి భిన్నమైన ఉద్దేశం కొరకైయుండాలి.

ప్రభువైన యేసు దినాల్లో, యూదులు విశ్రాంతి దినాన కూడుకొంటూ ఉండేవారు. ఆ దినాన వారు పని చేయరు గనుక అది వారికి అనుకూలమైన సమయమైయుండి ఉండాలి. "సమాజ మందిరం యొక్క ప్రధాన ఉద్దేశం బహిరంగ ఆరాధన కాదు, కాని పరిశుద్ధ లేఖనాలు బోధింపబడడమైయుంది."[1]

### క్రొత్త నిబంధన వాక్య భాగం

యేసు మరణాన్ని పునరుత్థానాన్ని జ్ఞాపకం చేసుకోడానికి క్రైస్తవులు సబ్బాతు దినాన కూడుకోలేదు. వారు సబ్బాతు గడిచిన తరువాత రోజున కలుసుకున్నారు.

క్రైస్తవులు ఒక ప్రత్యేక దినాన కలుసుకున్నారనేదానికి ఏకైక వచనం అపొ. 20:7లో కనిపిస్తుంది:

> ఆదివారమున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు, పౌలు మరునాడు వెళ్లనైయుండి, వారితో ప్రసంగించుచు అర్ధరాత్రివరకు విస్తరించి మాటలాడు చుండెను (అపొ. 20:7).

పెంతెకొస్తు పండుగ సమయానికి యెరూషలేము చేరుకోవాలనే తొందరలో పౌలు ఉన్నప్పటికీ (అపొ. 20:16), వారంలో తొలి దినమైన వారి కూడిక దినాన క్రైస్తవులతో కలుసుకోవాలనే ఉద్దేశంతో పౌలు ఆ వారమంతా త్రోయలోనే గడిపాడు (అపొ. 20:6). వారు రొట్టె విరుచుటకు కూడినప్పుడు, వారికి బోధించే సందర్భాన్ని అతడు తీసికొన్నాడు. ఎఫ్. ఎఫ్. బ్రూస్ యిలా వ్రాశాడు:

> త్రోయవద్ద ప్రయాణికులును ఆ ఓడ రేవువద్ద నివసించు సహ క్రైస్తవులును ఆదివారమున రొట్టె విరుచుటకు" కూడి వచ్చారనే ప్రతిపాదన ఆ దినమందు ఆరాధన కొరకు క్రైస్తవులు కూడి వస్తారనే ఆచరణకు నిస్సందేహమైన తొలి రుజువైయుంది.[2]

సైమన్ జె. కిష్టెమేకర్ అంగీకరిస్తున్నాడు లేక ఏకీభవిస్తున్నాడు:

> "వారములో మొదటి దినమున" (అంటే, ఆదివారం; ఆదివారపు ఆరాధనకు యిది క్రొత్త నిబంధన రిఫరెన్స్) ప్రభురాత్రి భోజనాన్ని కొనియాడడానికి క్రైస్తవులు కూడి వచ్చేవారు, దానివెంట "ప్రేమ విందు" అనే సామాన్యమైన భోజనం జరిగేది. అపొస్తలుల కార్యములలో, రొట్టె విరుచుట అనే దానికి పాలుపుచ్చుకొనడాన్ని కొనియాడడం అని భావం ...[3]

అపొ. 20:7ఎ లో "రొట్టె విరుచుట అంటే, 'ప్రభురాత్రి భోజనం' కాకుండ మరి ఏ యితర భావము తప్పక అయ్యుండదు" అని విల్లీ రోడ్‌ఫర్డ్ వ్రాశాడు.[4]

జె. డబ్ల్యు. మెగ్గార్వే సరిగా వ్రాశాడు:

> శిష్యులు రొట్టె విరిచినది వారంలో మొదటి దినమున అని ఈ లేఖన భాగము చూపుతుంది; మరియు ఆ దినమున వారు కూడుకొనే ప్రధాన ఉద్దేశాలు ఈ ఆజ్ఞను గైకొనడానికే. ఆ సందర్భంలో పౌలు ప్రసంగించడం ముఖ్యము కానిది లేక ఆకస్మికమైనది. ప్రభురాత్రి భోజనం యొక్క ఆరంభ ఏర్పాటులో, అది ఎంత తరచుగా జరిగించాలో లేక ఆచరించాలో ఏమీ చెప్పబడలేదు. "మీరు దీనిలోనిది త్రాగునప్పుడెల్ల నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడి" అని ప్రభువు పలికాడు (1 కొరింథీ. 11:25). ఇంతకంటె ఎక్కువగా ఏమియు చెప్పబడక ఉండినట్లయితే, ఎంత తరచుగా చేయాలన్న విషయం నిర్ణయించుకొనడానికి స్థానిక సంఘ విశ్వాసులకు విడిచిపెట్టబడి యుండేదే. అయితే తరువాత అపొస్తలులు ఈ విషయంలో పరిశుద్ధాత్మచేత నడిపింప బడ్డారు. ప్రభువుయొక్క వ్యక్తిగతమైన బోధవలన అనిశ్చయంగా విడిచిపెట్టబడినవాటి విషయంలో, వారి మాదిరి మనకు మార్గదర్శియై ఉంది. ఈ అంశం మీద కొద్దిగానే చెప్పబడింది. అయితే ఆ కొద్ది సందేశమే ప్రతివారం ఆచరించవలసిన ఆజ్ఞకు అనుకూలమైన తీర్మానమైయుంది.[5]

ప్రభురాత్రి భోజనమునకు సూచిక విషయంగా ఉండే రొట్టె విరుచుట అనే ప్రత్యేకమైన ఆచరణ కొరకు క్రైస్తవులు ఆదివారమున కూడినట్టు అపొ. 20:7 స్పష్టంగా చూపుతుంది. ఆరాధనకై వారు యితర దినాల్లో కూడారు, అయితే ఆదివారం ప్రత్యేకమైన దినం, అది వారి ప్రభువు దినం.

క్రైస్తవులు ఆదివారాన కూడేవారని సూచించే మరో లేఖన భాగం: "పరిశుద్ధుల కొరకైన చందావిషయమైతే నేను గలతీయ సంఘములకు నియమించిన ప్రకారము

మీరును చేయుడి. నేను వచ్చినప్పుడు చందా పోగుచేయకుండ ప్రతి ఆదివారమున మీలో ప్రతివాడును తాను వర్ధిల్లిన కొలది తనయొద్ద కొంత సొమ్ము నిలువ చేయవలెను" (1 కొరింథీ. 16:1, 2).

ఈ ప్రతిపాదననుండి నాలుగు తీర్మానాలను చేయవచ్చు:

(1) ఈ ఆచరణను పౌలు కొరింథీ సంఘానికి మాత్రమేగాక, యితర సంఘాలకు కూడా ఆజ్ఞాపిస్తున్నాడు.

(2) తాను అక్కడికి వెళ్లినప్పుడు దాని పోగుచేయడానికి తిరుగకుండ అవసరతలో ఉన్నవారి కొరకైన చందా ప్రతి ఆదివారమున జమచేసి పెట్టవలసియుంటుంది.

(3) ఆదివారం ఎందుకు ఎన్నుకోబడిందంటే, మందికి సంబంధించిన స్థలానికి క్రైస్తవులందరు కూడి వస్తారు, వర్ధిల్లిన కొలది వారు యిస్తూ ఉంటారు.

(4) వారు కూడి వచ్చుటకు ఆదివారానికి ఏదైనా ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉండియుండాలి; లేకుంటే, వేరొక దినం ఎన్నుకోబడియుండేదే.

## ప్రభువు యొక్క దినము

ప్రకటన 1:10లో యోహాను "ప్రభువు దినము" అని ఉపయోగించాడు. అందును బట్టి, ప్రభువైన యేసును ఘనపరచే ప్రత్యేకమైన ఒక దినం ఆది సంఘానికి ఉన్నట్టు తెలియవస్తుంది. "ప్రభువు యొక్క దినము" అనేది (Gk.: *te kuriake [or kyriake] hemera*) "Lord's day" "ప్రభువు దినము" "day of the Lord" (Gk.: *hemera tou kuriou*) ఒకటే కాదు. అది దేవుడు తన ఉగ్రతను కనుపరచి పగతీర్చుకొనే దినంగా ఉపయోగించబడింది (2 పేతురు 3:10).

షష్ఠి విభక్తి సర్వనామానికి బదులు *kuriake* అనేది ప్రభువును ఘనపరచే దినమనే భావనతో కర్మగా వాడబడింది. "ధ్వజపు దినం," "చక్రవర్తి దినం," "స్వతంత్ర దినం" అనే లాటిదే ఈ ప్రయోగం; నామ వాచకాన్ని విశేషణంగా చూపే ఆ దినాలు ధ్వజాన్ని, చక్రవర్తిని, స్వాంతంత్ర్యాన్ని ఘనపరచే దినాలుగా అవి ఉంటాయి.

"ప్రభువు దినం" (షష్ఠి విభక్తి రూపం దానికి అవసరం లేదు – అది విశేషణ మైనందున) లేక "సామ్రాజ్య సంబంధమైన దినం" (ఇంటర్ లీనియర్ తర్జుమాలో ఉన్నట్టు)[6] ప్రభువును జ్ఞాపకం చేసికొని ఆయనను ఘనపరచడానికి ప్రత్యేకపరచిన ప్రత్యేకమైన దినం. అది యూదుల సబ్బాతు దినం వంటిది కాదు. అది విశ్రమించడానికిని, ఐగుప్తు దాస్యంలోనుండి విడుదల పొందిన విషయాన్ని గుర్తు చేసికొనడానికి ఉద్దేశింపబడింది.

"ప్రభువు" *kuriake* అనే విశేషణం – ప్రభువును ఘనపరచడానికి సంబంధించిన రాత్రి భోజనాన్ని సూచించడానికి క్రొత్త నిబంధనలో మరొక్క సారి మాత్రమే కన్పిస్తుంది (1 కొరింథీ. 11:20-26). ఆయన ఘనతకొరకు ప్రత్యేకపరచిన ప్రత్యేక దినంలో మాత్రమే ఈ రాత్రి భోజనం ఆచరించబడుతుంది.

*Te kuriake hemera* అనే ఉక్తి, వారంలో మొదటి దినమైన ఆదివారాన్ని గూర్చి మాత్రమే క్రొత్త నిబంధనకు వెలుపట ఉపయోగించబడింది. అందువలన, ప్రకటన

1:10లో, యోహాను వారంలో తొలి దినమైన ఆదివారమున ఆత్మ వశుడైయున్న వాస్తవానికి బలాన్ని యిస్తుంది. ప్రభువైన యేసు మృతులలోనుండి లేచిన రోజు అదే (మత్తయి 28:1; మార్కు 16:1, 2; లూకా 24:1, ఆది క్రైస్తవులు కూడిన దినం అదే.

## ఆది క్రైస్తవ సాహిత్యం

"ప్రభువు దినమంటే" ఆదివారమేనని పండితులు యావన్మంది తీర్మానించారు. రెండవ శతాబ్దపు సాహిత్యంలో[7] ఈ పద ప్రయోగము ఆదివారాన్ని సూచిస్తున్న తీర్మానం తరచుగా స్థిరపరచబడింది. ఉదాహరణకు, క్రీ.శ. 180 ప్రాంతంలో వ్రాయబడిన పేతురు సువార్త అనే రచన ఈ ప్రతిపాదనను కలిగియుంది: "ప్రభువు దినమున పెందలకడనే మగ్దలేనే మరియ, ప్రభువు యొక్క శిష్యురాలు ... సమాధి యొద్దకు వచ్చింది."[8] క్రీ.శ. 190 ప్రాతంలో, అలెగ్జాంద్రియావాడైన క్లెమెంతు యిలా వ్రాశాడు: "తన దుష్ట మనస్సును తాను ఎప్పుడు వదలుకున్నా, సువార్త ప్రకారం అతడా ఆజ్ఞను జరిగిస్తాడు మరియు తనయందు ప్రభువుయొక్క పునరుత్థానాన్ని మహిమపరచుతూ ... ప్రభువు దినాన్ని ఆచరిస్తాడు."[9]

ఆదివారం ప్రత్యేకమైన దినంగా, ఆయన పునరుత్థానం తరువాత ప్రభువుయొక్క ప్రత్యక్షతలలో కూడా కన్పిస్తుంది.

> క్రీస్తు పునరుత్థానుడైన తరువాత, సువార్త రచనలయందు దాఖలు చేయబడిన ఎనిమిది ప్రత్యక్షతలలో ఆరు ఆదివారాన జరిగాయి: (1) మగ్దలేనే మరియకు (యోహాను 20:11-18); (2) తన దేహమునకు పూయుటకై సుగంధ ద్రవ్యములను తెచ్చిన స్త్రీలకు (మత్తయి 28:7-10); (3) ఎమ్మాయుకు వెళ్ళు యిద్దరు శిష్యులకు త్రోవలో (లూకా 24:13-33); (4) సీమోను పేతురుకు (24:34); (5) తోమా లేనప్పుడు పదిమంది శిష్యులకు (యోహాను 20:19-23; లూకా 24:36-49తో పోల్చి చూడు); మరియు తోమా తమతో కూడ ఉన్నప్పుడు పదకొండు మంది శిష్యులకు (యోహాను 20:24-29).[10]

ఆదివారమున యితర ప్రాముఖ్యమైన సంఘటనలు సంభవించాయి. పస్కా పండుగ వెనువెంట వచ్చిన ఆదివారమున ప్రభువైన యేసు మృతులలోనుండి లేచాడు (మత్తయి 28:1). పెంతెకొస్తు పండుగ యాభై దినాల తరువాత ఆరంభమయ్యింది (లేవీయ. 23:15, 16). పెంతెకొస్తు దినాన (అపో. 2:1-4) అంటే, ఆదివారమున ఆత్మ కుమ్మరించబడింది, సంఘం ఆరంభించబడింది–లేక స్థాపింపబడింది.

క్రీస్తు ప్రభువు యొక్క జ్ఞాపకార్థమును, గౌరవార్థమును క్రైస్తవులు కూడుకొనుటకు "ప్రభువు దినము" ప్రత్యేకమైన దినమని సూచించడానికి రుజువు బలంగా ఉంది. ఈ ప్రయోగాన్ని వారమునకు మొదటి దినమైన ఆదివారాన్ని సూచించడానికి ఆరంభ రచయితలు ఉపయోగించారు.

## చారిత్రక రుజువు

అపొస్తలుల కాలం ముగిసిన వెనువెంటనే రచించినవారు, కూడికకు ప్రత్యేకమైన దినముగా, వారములో మొదటి దినమైన ఆదివారమున ఆరాధనకై ఆది సంఘము కూడిన వాస్తవాన్ని స్థాపించారు. ఇందులో రెండవ శతాబ్దపు రచయితలున్నారు (క్రీ.శ. 101-200):

> (1) "నూతన నిరీక్షణను పొందినవారిని" సూచిస్తూ, వారు యికను ఏ మాత్రము సబ్బాతు (అక్షరార్థంగా "sabbathing") ఆచరించలేదని, అయితే ప్రభువు దినం ప్రకారం జీవిస్తున్నట్టు ఇగ్నేషియస్ అన్నాడు [Gk.: *kyriake* "దినము" నకు సంబంధించిన పదం లేకుండగనే] ఆయన ద్వారాను ఆయన మరణమునందును మన జీవితం ఉదయించింది (Magn 9:1). ఇక్కడ *kyriake* అనేది ప్రకటన 1:10లోని సంక్షిప్త రూపమైయున్నట్టు గోచరిస్తుంది. సందర్భంతో కూడిన ఈ వాస్తవం ఈ భాగాన్ని తర్జుమా చేసేటప్పుడు "దినము" అనే పదాన్ని చేర్చేలా నడిపిస్తుంది. ఈ సందర్భంలో ఇగ్నేషియస్ ప్రత్యేకించి ఆరాధనను ప్రస్తావించలేదు. (2) క్రైస్తవ ఆరాధనా సందర్భానికి "ప్రభువు యొక్క ప్రభువు (దినం)" అనే వింతైన ప్రయోగాన్ని *kyriake kyriou*, Did 14:1 ఉపయోగిస్తుంది. అయితే ఈ సందర్భాన్ని సబ్బాతుతో పోల్చి తారతమ్యాన్ని తెలుపలేదు. (3) అలాగే, ట్రేజన్‌కు ప్లినీ వ్రాసిన ప్రఖ్యాత ఉత్తరంలో (*Ep*. x.96) నిర్ణయింపబడిన దినంలో క్రైస్తవులు కీర్తన పాడడానికి కూడతారని (లేక ఒక రూపమైన మాటలు వల్లించడానికి) కూడతారని చెప్పాడు, అయితే ఆ దినాన్ని నిక్కచ్చిగా సూచించలేదు. (4) పాత సృష్టియొక్క ఎనిమిదవ దినమని పిలువబడిన మొదటి దినము యొక్క ప్రాధాన్యతను Barn. 15:9 బయటికి తెస్తుంది, కాని *kyriake* అనే పదాన్ని వినియోగించ లేదు. వీటినన్నిటిని చేర్చినప్పుడు మాత్రమే, పునరుత్థాన దినమైన వారంలో తొలి దినాన ఆది క్రైస్తవులు ఆరాధనకై కూడి వచ్చారన్న విషయం ఈ రచనా భాగాల్లో గుప్తం చేయబడి ఉంది.[11]

ఇగ్నేషియస్ అపొస్తలుడైన యోహాను యొక్క శిష్యుడై ఉండవచ్చు. అతడు *Magnesians*కు రచయిత. ప్లినీ క్రైస్తవుడు కాడు. ట్రేజన్ చక్రవర్తి క్రింద పొంతు బితూనియలకు రోమా గవర్నరుగా ఉండేవాడు. క్రైస్తవుల యొక్క చర్యలను అతడు ఎరిగినవాడైయున్నాడు. రెండవ శతాబ్దపు ఆరంభ కాలంలో క్రైస్తవులను గూర్చి అతడు ట్రేజన్ చక్రవర్తికి లేఖ వ్రాశాడు. ముందుగా చెప్పబడిన కొటేషన్‌కు మూలమైన డాక్యుమెంట్ యిదే: "వెలుతురు రాకముందే ఒక నిర్ణీతమైన దినమున వారు కూడుకునే అలవాటు కలిగియున్నారు."[12]

అదే కాలంలో వ్రాయబడిన డిడాకే యిలా అంటుంది: "ప్రభువు దినమున మీరు ఏకముగా కూడి, మీ బలి పవిత్రముగా ఉండునట్లు, మొదట మీ అపరాధములను మీరు ఒప్పుకొంటూ, రొట్టె విరిచి, కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి."[13]

బర్నబా పత్రిక అనే మారుపేరుతో ఉన్నది రెండవ శతాబ్దపు ఆరంభ కాలంలో వ్రాయబడింది. దానిలో ఈ ప్రతిపాదన ఉంది: "అందువలన ఆనందించడానికి గాను మేము ఎనిమిదవ దినాన్ని కూడా ఆచరిస్తాం, అందులో యేసుకూడా మృతులలోనుండి లేచాడు, ..."[14] అది ఎనిమిదవ దినమని ఎందుకు పిలువబడిందో జస్టిన్ మార్టియర్ అనే క్రైస్తవుడు యిలా వివరించాడు: "వారమునకు తొలి దినము, దినాలన్నిటికి అది

మొదటి దినమైయున్నా, చక్రంలోని దినముల యొక్క సంఖ్య ప్రకారం (అది యింకను మొటిదిగా నిలిచియుండగా) ఎనిమిదవదని పిలువబడింది."[15]

క్రైస్తవ సమాజాలను గూర్చి జస్టిన్ రెండవ శతాబ్దపు మధ్య కాలంలో యిలా వ్రాశాడు:

> మరియు ఆదివారం అని పిలువబడే దినాన పట్టణంలోగాని లేక పల్లె సీమలోగాని నివసించేవారందరు అదే స్థలంలో చేరుకుంటారు. సమయం అనుకూలించినంత మట్టుకు అపొస్తలుల జ్ఞాపకాల్లోనుండి లేదా ప్రవక్తల రచనలలోనుండియు చదవ బడతాయి.[16]
>
> అయితే మేము మా సామాన్యమైన కూడికలను ఆదివారమున జరుపుకుంటాం, ఎందుకంటే (చీకటిలోను) అంధకారంలోను పదార్థంలోను మార్పు తెచ్చి, దేవుడు లోకాన్ని చేసింది ఆ మొదటి దినముననే; మరియు మా రక్షకుడైన యేసుక్రీస్తు అదే దినమున మృతులలోనుండి లేచాడు.[17]

"ప్రతి ఒక్కరు నిర్ణయించుకున్నంత"[18] ఆ దినముననే యిచ్చారని కూడా అతడు వ్రాశాడు. క్రైస్తవులు (శనివారం) విశ్రాంతి దినాన ఆరాధించలేదని మాత్రమే గాక, పాత నిబంధన ఆజ్ఞాపించినట్లు వారు దశమ భాగం తీయలేదనియు సూచిస్తుంది.

"సమయం అనుకూలించినంత మట్టుకు" అన్న జస్టిన్ యొక్క ప్రతిపాదన – క్రైస్తవులకు ఒక పరిధిని తెలుపుతుంది. ఎందుకంటె తెల్లవారకముందే కూడి తరువాత వారు పనికి పోవుటకు వీలవుతుంది. వారు యూదుల విశ్రాంతి దినాన ఆరాధించి యుండినట్లయితే, వారు పని చేసేవారు కారు కాని ఆరాధించడానికి ఆ దినమంతా వారికి స్వేచ్ఛగా ఉండి, ఏ విధమైన అడ్డంకులు లేకుండేవి.

తన *Dialogue with Trypho*లో, జస్టిన్ యిలా వ్రాశాడు: "నా స్నేహితులారా, దీనికి మించి మీరు మమ్మును నిందించగలదేదైనా ఉందా? మేము ధర్మశాస్త్రం ప్రకారం జీవించమని, మీ పితరులవలె మేము శరీరమందు సున్నతి పొందమని, మీకువలె మేము సబ్బాతును ఆచరించం."[19]

కొరింథులో అధ్యక్షుడైన డియోనీసియస్ క్రీ.శ. 170లో రోమాలోని సంఘానికి వ్రాసిన ఉత్తరంలో యిలా అన్నాడు, "నేడు మేము ప్రభువు యొక్క పరిశుద్ధ దినాన్ని గడిపాం, అందులో మేము నీ పత్రికను చదివాం."[20]

క్రీ.శ. 178 ప్రాంతంలో రోమునందున్న అధ్యక్షునికి లియోనస్ అధ్యక్షుడైన ఐరేనియస్ వ్రాస్తూ, "ప్రభువు యొక్క పునరుత్థానపు మర్మాన్ని, ప్రభువు దినాన మాత్రమే కొనియాడడం బాధ్యత" అని అన్నాడు.[21] ఒక రచయిత యిలా తీర్మానించాడు:

> క్రీస్తు పునరుత్థానం యొక్క జ్ఞాపకార్థంగా ఆదివారం (రెండవ శతాబ్దం) అంతటిలో క్రైస్తవ ఆరాధనా దినంగా ఆచరింపబడినట్టు ఈ సాక్ష్యాలు చూపుతున్నాయి. ఈ కాలంలో ఆదివారం విశ్రాంతి దినంగా ఆచరించినట్టుగాని, దాని ఆచరణ యూదుల సబ్బాతు దినంగా ఆచరించినట్టుగాని, దాని ఆచరణ యూదుల సబ్బాతు దినాచరణతో ఏ విధంగాను సంబంధమున్నట్టుగాని ఏ సూచనా లేదు.[22]

వారంలో మొదటి దినమైన ఆదివారమున క్రైస్తవులు కూడుకొంటున్నట్టు చూపడానికి

మూడవ శతాబ్దంనుండి (క్రీ.శ. 201–300) బలమైన రుజువు ఉంది.

క్రీ.శ. 201 ప్రాంతంలో టెర్టూలియన్ వ్రాస్తూ, యిలా అన్నాడు: "ఆదివారాన్ని మేము పండుగ దినంగా చేస్తాం … అనేది బాగుగా ఎరుకైన వాస్తవమై ఉన్నందున, సూర్యుడు క్రైస్తవుల దేవతయైనట్టు … యితరులు ఊహించారు."[23] "మాకు సబ్బాతు పరాయిది" అని కూడా అతడు వ్రాశాడు.[24]

క్రీ.శ. 200 ప్రాంతంలో బార్డెసానేసు యిలా వ్రాశాడు: "వారంలో మొదటి దినం అనే ఒక దినాన, మేమందరం ఏకంగా కూడతాం …"[25]

*The Teaching of the Apostles* (అపొస్తలుల బోధ) అని మూడవ శతాబ్దపు చివరి భాగంలో వ్రాయబడినది, ఈ ఉపదేశాన్ని రికార్డు చేస్తుంది:

> అపొస్తలులు యింకను యిలా నియమించారు: వారంలో మొదటి దినాన ప్రార్థన (ఆరాధన) జరుగనీయుడి, మరియు పరిశుద్ధ లేఖనాలను చదవడం, మరియు బలి (సహవాసంలో పాలుపుచ్చుకొనడం): ఎందుకంటె వారంలో మొదటి దినాన ఆయన పరలోకానికి ఆరోహణుడయ్యాడు, మరియు వారంలో మొదటి దినాన ఆయన పరలోకపు దేవదూతలతో చివరిగా ప్రత్యక్షమౌతాడు.[26]

కార్తేజి అధ్యక్షుడైన సిప్రియన్, కార్తేజి మూడవ సమావేశంనుండి సినడ్‌కు సంబంధించిన పత్రికలో క్రీ.శ. 253లో యిలా వ్రాశాడు,

> ఎనిమిదవ దినాన్నిబట్టి … ప్రభువు తిరిగి ఉదయించవలసిన దినం అదే … మరియు ఆత్మయందు సున్నతిని ప్రసాదించే … ఎనిమిదవ దినం … ప్రభువు దినం, సూచనగా ముందు వెళ్లింది.[27]

ప్రాసంగికమైన ఈ సాక్ష్యాలు, ఆరంభంనుండి క్రైస్తవులు ఆదివారాన్ని ఆరాధనా దినంగా ఉపయోగించుకొంటున్నట్టు సూచిస్తున్నాయి. ముందు చెప్పబడిన రిఫరెన్సులన్నీ క్రీ.శ. 306–37లో కానెస్టాంటైన్ రోమా చక్రవర్తి కాకముందు వ్రాయబడినవే. ఆరాధన శనివారంనుండి ఆదివారానికి అతడు మార్చాడనేవారు, దానికి విరోధంగా నమ్మించే రుజువు ఎదుటనే అలా అంటారు. అతడు క్రైస్తవ ఆరాధనను శనివారంనుండి ఆదివారానికి మార్చలేదు; కాని క్రీ.శ. 321లో క్రైస్తవులు అంతకు ముందునుండి ఆరాధన చేస్తూ వస్తున్న ఆదివారం – సామ్రాజ్యంలో ఉన్న మతగుంపులన్నిటికి ఆరాధన కొరకైన ప్రభుత్వపు సెలవు దినంగా ప్రకటించాడు.

ఆది సంఘపు రచయితలనుండి ప్రతిపాదనలను కోట్ చేసిన తరువాత, ఎవరెట్ ఫెర్గూసన్ యిలా వ్యాఖ్యానించాడు, "ఆది క్రైస్తవ ఆరాధనా దినాన్ని గూర్చిన రుజువు స్పష్టమైనదియు, అపార్థము చేసికోలేనిదియునై ఉంది. వారు ఏడవ దినమైన సబ్బాతును యూదులవలె ఆచరించలేదు; కాని క్రీస్తు పునరుత్థాన దినమైన వారం యొక్క మొదటి దినాన వారు సమాజంగా కూడారు."[28]

ఆదివారాన ఆరాధించడానికి ఆక్షేపణ తెలిపేవారు, అది తప్పు అని అంటారు. ఎందుకంటె, సూర్య దేవతను ఘనపరచే పేరు అందులో ఉందని వారంటారు. ఇది

సరియైన వాదమైతే, శనివారం ఆరాధించడం కూడా తప్పే అయ్యుంటుంది ఎందుకంటే, ఆ దినానికి శని అనే రోమీయుల వ్యవసాయ దేవత గౌరవార్థం ఆ పేరు యివ్వబడింది గదా.

## ముగింపు

ఆరంభమునుండి క్రైస్తవులు వారములో మొదటి దినమైన ఆదివారమున, ప్రభువైన యేసును ఘనపరచడానికిని, ఆయనను జ్ఞాపకం చేసికొనడానికిని కూడి రొట్టె ద్రాక్ష రసములలో పాలుపొందుతూ ఉన్నట్టు లభ్యమైన చారిత్రక సమాచారము చూపుతోంది. అది వారు సబ్బాతు దినాన జరిగించలేదు. యూదా మతంనుండి వచ్చిన క్రైస్తవులలో (అన్యజనులలోనుండి వచ్చినవారు కాదు) ఇశ్రాయేలులో నివసించినవారు, మరియు పరదేశాలలో చెదరిపోయిన కొందరు సబ్బాతు రోజున విశ్రమించడం కొనసాగించారు. ఏదియెలాగున్నా, అలాగు జరిగించినవారు సహితము ఆదివారమున ప్రభురాత్రి భోజనాన్ని కూడా ఆచరించారు.

విల్లీ రోడోర్ఫ్ సరిగా తీర్మానించాడు,

> … ప్రాచీన సంఘంలో ప్రభురాత్రి భోజనాన్ని ఆచరించడానికి స్థానిక సంఘం కూడకుండ ఆదివారం గతించి పోవడమనేది జరుగని పనియై ఉంటుంది. ప్రభురాత్రి భోజనం లేకుంటే సంపూర్ణంగా ఆదివారంలో ఏమీ లేనట్టే. ప్రభురాత్రి భోజనము కేంద్ర స్థానమైయుండి ఆరాధనలోని మిగిలిన భాగాలు దాని చుట్టు వాటి స్థానాన్ని తీసికొన్నవై ఉంటాయి. మరియు ఇతర సమయాల్లో సాధారణంగా ప్రార్థన కొరకు లేక సాధారణమైన భోజనం కొరకు కూడేది కద్దు. అయితే ఆదివారమున మాత్రమే ప్రభురాత్రి భోజనానికి (వారు కూడతారు).[29]

క్రైస్తవులకు ఆదివారం ప్రత్యేకమైన దినం – విశ్రాంతి కొరకు కాదు సుమీ, ఆరాధన కొరకు. ప్రభువు వచ్చు పర్యంతము ఆయన జ్ఞాపకార్థంగా క్రైస్తవులు ప్రత్యేకించి ప్రభురాత్రి భోజనం చేయడానికి కూడతారు (1 కొరింథీ. 11:26).

---

సూచనలు

[1]J. D. Douglas, ed. *The New International Dictionary of the Bible*, gen. ed. Merrill C. Tenney (Grand Rapids, Mich.: Regency Reference Library, Zondervan Publishing House, 1987), s.v. “Synagogue” by Walter W. Wessel. [2]F. F. Bruce, *Commentary on the Book of the Acts*, The New International Commentary on the New Testament, gen. ed. F. F. Bruce (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1986), 407-8. [3]Simon J. Kistemaker, *New Testament Commentary: Exposition of the Acts of the Apostles* (Grand Rapids, Mich.: Baker Book House, 1990), 716. [4]Willy Rordorf, *Sunday*, trans. A. A. K. Graham (Philadelphia: Westminster Press, 1968), 221. [5]J. W. McGarvey, *New Commentary on Acts of Apostles*, vol. 2 (Lexington, Ky.: N.p., 1892; reprint, Delight, Ark.: Gospel Light,

n.d.), 179. [6]*The Interlinear NASB - NIV Parallel New Testament in Greek and English,* interlinear trans. Alfred Marshall (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1993), 702. [7]H. Waterman, “the Lord's Day,” in *The Zondervan Pictorial Encyclopedia of the Bible,* vol. 3, gen. ed. Merrill C. Tenney (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1975), 965. [8]*Gospel of Peter* 12:50, quoted in Everett Ferguson, *Early Christians Speak* (Abilene, Tex.: Biblical Research Press, 1971), 68. [9]Clement of Alexandria *Miscellanies* VII.xii.76. 4, quoted in Ferguson, 68. [10]Waterman, 964.

[11]Geoffrey W. Bromiley, “Lord's Day,” in *The International Standard Bible Encyclopedia,* gen. ed. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1986), 3:159. [12]Pliny *Letters* X.xcvi quoted in Ferguson, 81. [13]*Didache* 14:1, in J. B. Lightfoot, trans. and ed., *The Apostolic Fathers,* ed. and completed J. R. Harmer (London: Macmillan and Co., 1891; reprint, Grand Rapids, Mich.: Baker Book House, 1971), 128. [14]*Epistle of Barnabas* 15, in Lightfoot, 152. [15]Justin Martyr *Dialogue With Trypho* 41:4, quoted in Ferguson, 68. [16]Justin Martyr, *Apology I* 67. 3. [17]Justin Martyr, *Apology I* 67. 7. [18]Justin Martyr, *Apology I* 67. 6. [19]Justin Martyr *Dialogue with Trypho* 10:1, quoted in Ferguson, 68. [20]Quoted in Eusebius *Ecclesiastical History* 4. 23.

[21]Irenaeus, quoted in Eusebius 5.24. [22]Waterman, 966. [23]Tertullian *To the Nations* 1.13. [24]Tertullian *On Idolatry* 14.6, quoted in Ferguson, 68. [25]Bardesanes, *On Fate,* quoted in Ferguson, 69. [26]*The Teaching of the Apostles,* The Ante-Nicene Fathers, vol. 8, 668. [27]Cyprian, *Epistle* 64:4, quoted in Waterman, 967. [28]Ferguson, 70. [29]Rordorf, 305.